## హిండెన్ బర్గ్ దోషులపై చర్యలు తీసుకోవాలి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు రాష్ట్ర కాంగ్రెస్ చేపట్టిన ధర్నాలో ప్రసంగిస్తున్న ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు.హిండెన్ బర్గ్ రిసెర్చ్ ఆరోపణలపై మోదీ ప్రభుత్వం తక్షణం స్పందించి సెబీ ఛైర్ పర్సన్ మాధబి పురి బుచ్, ఆదానీల పైన చర్యలు తీసుకోవాలని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేసారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన ధర్నాలో భాగంగా ఆయన హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో ప్రసంగించారు. సెబీ ఛైర్ పర్సన్ ను తక్షణం ఆ పదవి నుంచి తొలగించి, దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు. హిండెన్ బర్గ్ రిసెర్చి సంస్థ గతంలో కూడా ఆదానీ గ్రూపులో అవకతకలు జరిగాయని వెల్లడించినా తూతూ మంత్రంగా విచారణ జరిపించి క్లీన్ చిట్ ఇవ్వడం దారుణమని శ్రీధర్ బాబు ఆక్షేపించారు. దేశంలో ఎన్నో వాణిజ్య సంస్థలు ఉండగా ఆదానీ గ్రూప్ పైనే ఆరోపణలు ఎందుకు వస్తున్నాయో గుర్తించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## ఆంక్షలు లేకుండా రైతులకి ఏకకాలంలో రుణమాఫీ వర్తింపజేయాలి



**తెలంగాణ వీణ/మంథని:** గురువారం రోజున మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నిబంధనలు లేకుండా ఏక కాలంలో రుణమాఫీ వర్తింపచేయాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు పూర్తి మొత్తంలో తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేసాం అనడంలో అతిశయోక్తి గా ఉందని అన్నారు. ఎంతసేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రి వర్గం టిఆర్ఎస్ పార్టీని నాయకులను దూషించడమే పరమావధిగా ఎంచుకున్నారే తప్ప ఎలక్షన్ ముందు వారు ఇచ్చిన హామీలను మరిచి తెలంగాణ ప్రజానీకానికి చేసిందయితే ఏమీ లేదని ప్రశ్నించారు. ఏ ఆంక్షలు లేకుండా రైతులకి ఏకకాలంలో రుణమాఫీ వర్తింపజేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులని ఆశీర్వదించిన దుద్దిల్ల శ్రీను బాబు

**తెలంగాణ వీణ/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రానికి చెందిన తాడవేన సారయ్య - లక్ష్మీల ద్వితీయ కుమార్తె రమ్య- మహేష్ ల వివాహం గురువారం జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శీను బాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,మరియు ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు పతకం సాధించిన మెట్టు హాసినికి సన్మానం

**తెలంగాణ వీణ/మంథని:** హర్యానాలో కాయ్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణకు బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని ని సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోటికారి కిషన్ జి. ఈనెల 16 17 18 తేదీలలో హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో నిర్వహించిన కాయి జాతీయ కరాటే పోటీలలో 17 సంవత్సరాలు 68 కేజీలు కుమితి విభాగంలో మెట్టు హాసిని తెలంగాణకు బంగారు పతకం సాధించింది.గురువారం రోజున మర్రివాడలోని కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఇంటి వద్ద తెలంగాణకు బంగారు పతకం



సాధించి పెట్టిన పెట్టు హాసినిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కిషన్జీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిరోజు నిత్యం మహిళలపై జరుగుతున్న అత్యాచారం దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క విద్యార్థిని కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జపాన్ సితోరియు కరాటే అకాడమీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య, రాష్ట్ర రిఫరీ కమిషన్ కావేటి సమ్మయ్య, పిటి లక్ష్మణ్,ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, కావేటిశివ, హర్ష వర్ధన్, ఎండి షరీఫ్ కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# శివారు గ్రామాలను వేరు చేయవద్దు

**- సబ్ కమిటీ ముందు ప్రతిపాదనలు పెట్టిన వజ్రేష్ యాదవ్ - సుముఖత వ్యక్తం చేసిన మంత్రుల సబ్ కమిటీ - మున్సిపాలిటీలలో శివారు గ్రామాలను కలపాలని కలెక్టర్‌కు ఆదేశాలు**

**తెలంగాణ వీణ/మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 22:** అవుటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న మేడ్చల్ జిల్లా పరిధిలోని గ్రామాలను వేరు చేయకుండా పాత మున్సిపాలిటీలలో కలపాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మంత్రుల సబ్ కమిటీ ముందు ప్రతిపాదన పెట్టారు. ఈ మేరకు గురువారం నాడు జీహెచ్ఎంసీలో గ్రామాల విలీనంపై మంత్రుల సబ్ కమిటీ సమావేశం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో సబ్ కమిటీ చైర్మన్ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్



బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మంత్రుల సబ్ కమిటి సభ్యులు రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర బీసీ సంక్షేమం,అర్టీసీ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. దాన కిశోర్,సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అంకుషాపూర్,అవుషాపూర్,మాదారం గ్రామాలను ఘటకేసర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని,కీసర మండల పరిధిలోని బోగారం,అంకిరెడ్డిపల్లి గ్రామాలను నాగారం మున్సిపాలిటీలో విలీనం చేయాలని ప్రతిపాదన చేయగా సుముఖత వ్యక్తం చేసిన మంత్రుల సబ్ కమిటీ

# పలు పరిశ్రమలు పరిశీలించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

**- స్థానిక ఎమ్మెల్యే, కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో కలిసి ఈరోజు పోచంపల్లి మండలంలోని అంతమ్మ గూడెం, దోతిగూడెం ప్రాంతాలలో ఉన్న పలు పరిశ్రమలను పరిశీలించడం జరిగింది**

**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి/పోచంపల్లి, ఆగస్టు 22:** ఈ ప్రాంత ప్రజలు, రైతులు కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను గతంలోనే పరిశీలించాం. పార్లమెంటులో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కూడా కోరడం జరిగింది. ఈ ప్రాంత ప్రజలు ఈ పరిశ్రమల వల్ల



చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపాను. గతంలో ఈ పరిశ్రమలను పరిశీలించడానికి వచ్చినప్పుడు కాలుష్య కారక నీటిని అరికట్టాలని, కాలుష్య వెదజల్లే పరిశ్రమలకు సంబంధించి అన్నిటిని అరికట్టాలని చెప్పడం జరిగింది. ఈరోజు పలు కంపెనీలకు సూచనలు చేశాం. 15 రోజులలో గ్రౌండ్ వాటర్, ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది, నాలుగు గంటలుగా ఈ పరిశ్రమలను పరిశీలించాం. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలనే హెచ్చరిస్తున్నాం... ఇలానే ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ చేస్తామంటే ఊరుకునేది లేదు. 60 రోజులు డెడ్ లైన్ విధిస్తున్నాం. ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్ లేకుండా పరిశ్రమలు చూసుకోవాలని, ప్రజలకు హాని చేసే పరిశ్రమల పై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## అపోహాలు వీడండి నేత్రదానంకు ముందుకు రండి

**తెలంగాణ వీణ/కమాన్‌పూర్ :** నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సభా కార్యక్రమం నిర్వహించారు.అపోహాలు వీడి మరణానంతరం నేత్ర, అవయవ, దేహాదానం చేయడానికి ముందుకు రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం రోజున రాజాపూర్ గ్రామంలో నివసించే నేత్రదాత బుగ్గే కొమురక్క వయసు 56 స"లు సంస్మరణ సభ ఈరోజు వారి స్వగృహం వద్ద సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాత సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.లింగమూర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి మాట్లాడారు. దుఃఖంలో కూడా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకు నవీన్, కూతుర్లు సువర్ణ, సుజాత,కుమారస్వామి లకు అభినందనలు తెలిపారు అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## కరీంనగర్‌లో మెగాస్టార్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**- ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్ ఆధ్వర్యంలో...**

**తెలంగాణ వీణ/కరీంనగర్ :** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టవర్ సర్కిల్ రాజు టీ స్టాల్ యందు చిరంజీవి అభిమానుల ఆనంద ఉత్సవాల్లో కేక్ కట్ చేయడం అభిమానుల సంబరాలతో ఆ ప్రాంతమంతా సంతోషం వ్యక్తం చేశారు.కష్టపడి ఇష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొని నిలబడ్డ ఏకైక హీరో మెగాస్టార్ చిరంజీవి అంజనీపుత్రులుగా నామకరణం చేసుకొని నకిలీ మనిషిగా పున్నమినాగుల ఖైదీల మగమహారాజుల జగదేకవీరుడు అతిలోకసుందరుడుగా ప్రపంచంలో తెలియని వారని ఉండరు ఈ మెగాస్టార్ గురించి ఎంత చెప్పినా తక్కువే నేత్రదానంలో నెంబర్ వన్ రక్తదానంలో నెంబర్ వన్ కుటుంబంలో నెంబర్ వన్ ఎక్కడ చూసినా మెగాస్టారే నెంబర్ వన్ అంజలి దేవి కుమారులుగా ఆంజనేయస్వామి భక్తులుగా ప్రపంచ నలుమూలల నుండి అభిమానులను సంపాదించుకున్న మన మెగాస్టార్ చిరంజీవి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ పుట్టినరోజు కార్యక్రమం త్రిమూర్తుల అభిమాన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కార్యక్రమం జరుపుకోవడం అయినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవమాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్ గౌడ్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.



